## అబ్దుల్‌అజీజ్‌ని పరామర్శించిన అమర్నాథ్‌రెడ్డి, బీద



**నెల్లూరు జూన్ 10, ప్రభాతవార్త-వైద్యం** గత కొంతకాలంగా అనారోగ్య కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్‌ను శనివారం నగరంలోని హరనాథపురంలోని అజీజ్ నివాసంలో మాజీమంత్రి అమర్నాథ్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర పరామర్శించి, ఆయన ఆరోగ్య వివరాలను ఆరా తీశారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా రాజకీయ పరిణామాలు, లోకేష్ యువగళం పాదయాత్ర నెల్లూరుకు చేరుకోనున్న తరుణంలో ఆ ఏర్పాట్లపై వారు సుదీర్ఘంగా చర్చించారు.




# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## ఆచార్య అకాడమి ఉచిత డెమో క్లాసులు

**నెల్లూరు,జూన్10 ప్రభాతవార్త-విద్య** గ్రూప్-1,గ్రూప్-2 అధికారులు కావాలనుకునే నిరుద్యోగులకు ఉత్తమ శిక్షణ ఇస్తూ అనేకమందిని ఉద్యోగాలుక ఎంపిక చేయించిన తమ సంస్థ నేడు నగరంలో త్వరలో ప్రారంభం కానుండటం సంతోషంగా ఉందని ఆచార్య అకాడమి సంస్థ డైరెక్టర్ మోహన్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక వనంతోపు సెంటర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ సంస్థ ఆధ్వర్యంలో గ్రూప్-1,2 పరీక్షలకు సన్నద్ధమైయ్యే అభ్యర్ధులకు నేడు వనంతోపుసెంటర్‌లోని ఈఎస్‌ఆర్ గెస్ట్ఇన్ నందు ఉచిత గ్రాండ్ డెమో క్లాసులను నిర్వహించనున్నామన్నారు. నేటి ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు ఈ క్లాసులు జరుగుతాయన్నారు. అందరూ ఈ ఉచిత డెమె క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

## టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న ఎమ్మెల్యేలు ఆనం, మేకపాటి, కోటంరెడ్డి

**నెల్లూరు జూన్ 10, ప్రభాతవార్త-వైద్యం** ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి గత కొంతకాలంగా అసంతృప్తితో వైసీపీ పార్టీతో దూరంగా ఉంటున్న విషయం విధితమే, ఈ తరుణంలో శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న ఆనం.రామనారాయణరెడ్డి ఇంటికి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, మాజీమంత్రి అమర్నాథ్‌రెడ్డి, నెల్లూరు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బీసీ.జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం.విజయరామిరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ రమణ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు భేటీ అయ్యారు. టీడీపీ నేతలకు ఆనం ఆత్మీయంగా స్వాగతం పలికి, వారిని శాలువాలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి లోకేష్ చేపట్టిన పాదయాత్ర త్వరలో నెల్లూరుకు రానున్న తరుణంలో పాదయాత్రతోపాటు రాజకీయ పరిణామాలు, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా ఆ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం.ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్ర నిర్వహణపై సమీక్షించామన్నారు. శుక్రవారం చంద్రబాబునాయుడుని తాను మర్యాదపూర్వకంగా కలిసి నడుస్తామని చెప్పడం జరిగిందని, దానికి ఆయన సుముఖత వ్యక్తం చేయడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. లోకేష్ పాదయాత్ర ఈ జిల్లాలో పూర్తి అయిన తరువాత అధికారికంగా అమరావతిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరుతామని చంద్రబాబుకి చెప్పడం జరిగిందని, అందుకు చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో లోకేష్ పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్నాడని, ఈనెల 13న ఆత్మకూరు నియోజకవర్గానికి పాదయాత్ర చేరుకుంటుందన్నారు. 33రోజులు జిల్లాలో రాయలసీమ కంటే నెల్లూరు ఘన విజయం సాధించేలా చూస్తామన్నారు. అందుకు శుభసూచకంగా ఆనం ఆశీర్వాదాలు కూడా ఉండడమేనన్నారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా ఉదయగిరిలో టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొననున్నాడన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కూడా చేరుతున్నాడన్నారు. నెల్లూరు నుండే వైసీపీకి చుక్కలు చూపించే కార్యక్రమానికి నాంది పలకనుందన్నారు. ఈ జిల్లాతో ప్రారంభమైన తిరుగుబాటు ఈ రాష్ట్రమంతా కూడా జరగనుందన్నారు. అది కూడా రామనారాయణరెడ్డితోనే పునాది ఏర్పడిందన్నారు. అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి కూడా పాదయాత్రలో పాల్గొంటాడని, రాయలసీమలో కూడా పాదయాత్ర



విజయవంతమైందన్నారు. గతంలో పాదయాత్ర గురించి మాట్లాడిన వైసీపీ నేతలు సీఎం సొంత జిల్లా కడపలో పాదయాత్రకు వచ్చిన స్పందన చూసి నోరు మెదపలేకపోతున్నారని విమర్శించారు. అంతకు రెట్టింపుతో పాదయాత్రను విజయవంతం చేస్తామన్నారు.

**శ్రీధర్‌రెడ్డితో బీద, అమర్నాథ్‌రెడ్డి చర్చలు**

మాజీమంత్రి అమర్నాథ్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలు శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని మాగుంటలేఅవుట్‌లో ఉన్న ఆయన నివాసంలో కలిశారు. జిల్లాలో లోకేష్ చేస్తున్న పాదయాత్ర ఏర్పాట్లు, విజయవంతం అయ్యిందేందుకు చేయాల్సిన పనులపై చర్చించుకున్నారు. పాదయాత్ర సమయంలోనే లోకేష్ నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ బాధ్యతలను శ్రీధర్‌రెడ్డికి అప్పచెప్పనున్నట్లు టీడీపీ నాయకులు తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే రాజకీయ పరిణామాలు, పాదయాత్ర, పార్టీలో చేరికపై దాదాపు రెండు గంటలపాటు చర్చించుకున్నారు.

**తిరిగి టీడీపీలోకి రాక**

జిల్లాలో ఒకప్పుడు రాజకీయాలను శాసించిన ఆనం కుటుంబసభ్యులు తిరిగి ఒకొక్కరుగా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. అందులో భాగంగా మాజీమంత్రి, వైసీపీ రెబల్ ఎమ్మెలే ఆనం రామనారాయణరెడ్డి టీడీపీలో చేరేందుకు ముహూర్తం నిర్ణయించుకున్నారు. దివంగత సీఎం ఎన్టీఆర్ హయాంలో 1985లో తొలిసారిగా టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 1988లో ఆయనకు ఎన్టీఆర్



కేబినెట్లో రోడ్లు భవనాల శాఖామంత్రిగా బాధ్యతలు అప్పగించారు. ఆ తరువాత టీడీపీ జిల్లా దేశం ధోరణి నచ్చక పార్టీకి రాజీనామా చేశాడు. 1999లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాపూరులో పోటీ చేసి గెలిచారు. 2004లో రాపూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ విజయం సాధించారు. 2007 వైఎస్. రాజశేఖర్‌రెడ్డి కేబినెట్లో సమాచార పౌరసంబంధాలు, టూరిజం, సినిమాటోగ్రఫీ, మ్యూజియం, ఆర్కియాలజీ శాఖామంత్రిగా పనిచేశారు. 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణలో మున్సిపల్ శాఖామంత్రిగా బాధ్యతలు నిర్వర్తించార. అప్పట్లో తనకంటూ ప్రతి గ్రామంలో కొంతమందిని ఏర్పాటు చేసుకుని బలమైన ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకున్నారు. మారినకాలంలో 1989 తరువాత రామనారాయణరెడ్డి, ఆయన సోదరుడు దివంగత వివేకానందరెడ్డిలు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ మాజీ సీఎం నేదురుమల్లి.జనార్ధన్‌రెడ్డిని ఢీకొని జిల్లా రాజకీయాలను శాసించారు. 2014లో ఆత్మకూరు నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసి పరాజయం పాలైయ్యారు. అప్పటి నుండి కొంత కాలంపాటు ఆనం సోదరులు ఏ పార్టీకి వెళ్ళకుండా మౌనంగా ఉన్నారు. తరువాత దివంగత ఆనం.వివేకానందరెడ్డి చొరవతో తమ్ముడైన రామనారాయణరెడ్డి ఇద్దరు కలసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కొంత కాలంపాటు టీడీపీలో పనిచేశాక క్రమంగా టీడీపీపై అసంతృప్తిని వెళ్ళగక్కసాగారు. ఈ క్రమంలో వివేకానందరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా రామనారాయణరెడ్డి ఒంటరి అయ్యారు. 2019 ఎన్నికలకు ముందు ఆయన వైసీపీ పార్టీలో చేరారు. ఆ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఆయనను నియమించారు. ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తూ 2019లో అక్కడ నుండే ఎమ్మెల్యేగా పోటీ గెలిచారు. గెలుపొందిన కొద్దికాలంలోనే ఆయనను పార్టీ పెద్దగా పట్టించుకోలేదు. పార్టీ పట్ల వ్యతిరేకంగా ఉన్నాడంటూ సీఎం జగన్ ఆనంని అలాగే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి, మేకపాటి.చంద్రశేఖర్‌రెడ్డిలను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. దీంతో వారు పార్టీ మారకుండా ఉన్నప్పటికీ టీడీపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూండేవారు. ఈ క్రమంలో ఆనం టీడీపీలో చేరనున్నట్లు ప్రకటించారు.

## కావలిలో తెగిపడుతున్న విద్యుత్ వైర్లు...తప్పిన ప్రాణాల ముప్పు



**కావలి, జూన్ 10 ప్రభాతవార్త** కావలి పట్టణంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ముందుచూపు కొరవడటంతో విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటీవల కాలంలో విద్యుత్ సరఫరా అయ్యే వైర్లు తెగిపడిపోతున్నాయి. ఈ సంఘటనల్లో వందలాది మందికి ప్రాణముప్పు తృటిలో తప్పింది. లేకుంటే ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో పాండురంగ స్వామి ఆలయం వద్ద ఉన్నపళంగా విద్యుత్ సరఫరా అయ్యే వైరు తెగి కిందపడిపోయింది. స్థానికులు గుర్తించి విద్యుత్ అధికారులకు సమాచారం అందించినా సకాలంలో స్పందించలేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. అటు మొన్న ఒకసారి పొట్టి శ్రీరాములు సెంటర్‌లో జాతీయ రహదారిపై విద్యుత్ వైరు తెగి రోడ్డు మీద పడింది. వందలాది మందితో ఆ సమయంలో టిడిపి నేతల ర్యాలీ సాగింది. ఈ రెండు సంఘటనల్లో ప్రమాదాలు తప్పాయి. ఏ మాత్రం ఏమరుపాటు వున్నా ప్రాణాలు హరి అనాల్సిందే. విద్యుత్ శాఖలో ఇఇ, డిఇ,ఎడిఇ, ఎఇలు, ఇబ్బడి ముబ్బడిగా ట్రాన్స్‌కో సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ ఏ స్తంభం ఎక్కడ వాలందో, ఎక్కడ పడిపోతుందో, వైర్లు కుప్పలు తిప్పలుగా వున్నాయో,చిన్నపాటి గాలికి ఏ ప్రాంతంలోని వైరు తెగి కింద పడిపోతుందో అన్న పర్యవేక్షణ లేదన్న విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే ప్రజలు సమాచారం ఇవ్వాలంటే ఆ అధికారుల, సిబ్బంది సెల్‌ఫోన్లలో స్విచ్ ఆఫ్ అని సమాధానం వస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు. నిన్న పాండురంగ స్వామి ఆలయం వద్ద విద్యుత్ వైరు తెగి కిందపడిపోతే విద్యుత్ సరఫరాకు గండిపడింది. రెండు, మూడు గంటల తర్వాత తాత్కాలికంగా పునరుద్ధరించారు. ఇటీవల కావలి పట్టణంలో పలు ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ ప్రాంతాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఒక వైపు మండుతున్న ఎండలకు తట్టుకోలేకపోతున్న సమయంలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుంటే పిల్లలు, వృద్దుల బాధలు వర్ణణాతీతంగా మారుతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యాన్ని, అసమర్ధతను విడనాడి పట్టణంలో కరెంటు స్తంభాలు, విద్యుత్ వైర్ల పరిస్థితిపై యుద్ధప్రాతిపదికన అధ్యయనం చేసి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కావలి పట్టణ ప్రజానీకం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది.

## రంజింపజేసిన "భవ్యహాసిని" నిర్విరామ నృత్యప్రదర్శన



**నెల్లూరు, జూన్20 ప్రభాతవార్త-విద్య** నగరంలోని సా ్ధనిక దర్గామిట్ట శబరిశ్రీరామక్షేత్రంలో శనివారం నగరానికి చెందిన భతరనాట్య కళాకారిని నల్లంగు భవ్యహాసిని మూడు గంటలపాటూ నిర్విరామంగా ప్రదర్శించిన నృత్య ప్రదర్శన విమర ్శకుల ప్రశంసంలను అందుకోవటంతోపాటూ చూపరులను మంత్రముగ్దులను చేసింది.కృష్ణమూర్తి అకామి కరస్పాండెంట్ సుబ్బరాయుడురాజు, ఆలయ మేనేజర్ నరేష్ స్వాములు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ నిర్వరామ కళా ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సంద్భంగా హాసిని తల్లిదండ్రులు చెంచులక్ష్మీ, సునీల్‌కుమార్‌లు మాట్లాడుతు తమ కుమార్తె స్మాలర్ స్కారల్స్ పాఠశాలలో 7వ గతగతి చదుతుందని, హాసినికి భరతనాట్యంపై ఉన్న మక్కువని అర్ధంచేసుకుని ప్రత్యేక శిక్షణ ఇప్పించటం జరిగిందన్నారు. గతంలో తమ కుమార్తె అనేక అవార్డులనుసైతం సొంతం చేసుకోవటం జరిగిందన్నారు. చదువులో రాణిస్తూనే చిత్రలేఖనంలో సత్తా చాటిందన్నారు. నృత్యంపై తనకున్న మక్కువతో నగరంలోని అన్నీ పుణ్యక్షేత్రాల్లో అనుమతులు తీసుకుని ఒక్కో పున్యక్షేత్రంలో ఒక్కో రోజు నిర్విరామ నృత్యప్రదర్శనను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని శబరిశ్రీరామక్షేత్రంనుండి ప్రారంబించటం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. తమ చిన్నారిని పురవాసులు, ప్రముఖులు తప్పక ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి గురువులు ఇకె.సుబ్రహ్మణ్యం, కామాక్షి ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ చేసిన విపిఆర్ దంపతులు



**నెల్లూరు సిటీ,జూన్10,ప్రభాతవార్త** వి.పి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఉత్తర భారతదేవ ఎస్వి దేవస్థానం,తిరుమల తిరుపతి దేవస్థానం స్థానిక సలహా కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో విపిఆర్ విద్య చిన్నారులకు స్కూల్ బ్యాగులు,పుస్తకాలను పంపిణీ చేశారు.విపిఆర్ విద్య కార్యాలయాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 6వ తరగతి విద్యర్ధులకు 2023-2024 విద్యా సంవత్సరానికి గాను, కిట్స్(బ్యాగులు,పుస్తకాలు,షూస్)అందజేశారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేదవిద్యార్ధులకు ఉచిత విద్య అందించాలనే సదుద్దేశంతో ఈ పాఠశాలలను స్థాపించామని తెలిపారు.విద్యార్ధులు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉన్నత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్ధులందరికీ నైతిక విలువలతో కూ డిన విద్యను భోదిస్తున్నామని తెలిపారు.పదవ తరగతి పరీక్షలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్ధికి ఉన్నత విద్యకోసం తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. క్రమశిక్షణ,చదువు విషయంలో తల్లిదండ్రులు రాజీ పడకూడదని సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉత్తమ సాధన అవసరమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అద్యాపకుల విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**నెల్లూరు, జూన్20 ప్రభాతవార్త-విద్య** క్రీడాకారులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన క్రీడా శిక్షణా శిబిరానలు సద్వినియోగం చేసుకుని తద్వారా రాణించాలని డిప్యూటీ కలెక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. జిల్లా క్రీడాప్రాధికారసంస్థ ఆధ్వర్యంలో గత 30రోజులుగా నిర్వహించిన వేసవి క్రీడాశిక్షణా శిబిరాల ముగింపును శనివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు సరి ్టఫికేట్స్‌ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారుకుల ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. గ్రామీణప్రాంతాల్లో క్రీడాకారులను గురి ్తంచేందుకు ఈ శిక్షణాశిబిరాలు ఉపకరిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సాధారణమని ఓడినవారు రెట్టించిన ఉతా ్సహంతో ప్రయత్నించాలన్నారు. క్రమశిక్షణతో రాణించినప్పుడే ఉన్నత శికరాలకు చేరుతారని సూచించారు. అనంతరం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్ మాట్లాడుతు గత 30రోజులుగా తమ సంస్థ ఆధ్వర్యంలో వేసవి క్రీడాశిబిరానలు నిర్వహించిన అనేకమంది చిన్నారులకు వివిధ రకాల క్రీడల్లో శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. వీరందరూ క్రమం తప్పకుండా ఆయా క్రీడల్లో శిక్షణను కొనసాగించి నేపుణ్యం పెంచుకోవాలన్నారు. ఈ శిబిరాల విజయవంతానికి కృషిచేసిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా క్రీడాప్రాధికార సంస్థలో విదులు నిర్వహిస్తు బదిలీపై వెలుతున్న కోచ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ ్యక్షులు ఆనం మహేష్‌కుమార్‌రెడ్డి, నిర్మలా ఏజన్సీ అధినేత నిర్మల నరసింహారెడ్డి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా పెంచలస్వామి కళ్యాణ మహోత్సవం

**పెంచలకో(రాపూరు),జూన్10ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చిన ఐదవ శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని స్వామి వారి దర్శనానికి భారుల తీరారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తుల గోవింద నామస్మరణలతో కోన గిరులు గోవింద నామాలతో ప్రతిద్వనించాయి. తెల్లవారుజామున స్వామి వారి ములవిరాట్‌కు అభిషేకం, గోపూజ,స్వామి వారికి పూలంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి కళ్యాణ మండపంలో స్వామి వారికి ఉభయదేవేరులతోవేదమంత్రోచ్ఛరణల మద్య వేదపండితులు కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా



నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి కోనలో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి,అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన



భక్తులకు కావలసిన బోజన వసతి ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి,ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## కెనరా బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో మెగారిటైల్ లోన్ ఎక్స్‌పో

**నెల్లూరు కార్పొరేషన్,జూన్10,ప్రభాతవార్త**నెల్లూరు నగరంలోని కెనరాబ్యాంకు రీజనల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెగారీటైల్ లోన్ ఎక్స్‌పో ను శనివారం కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఏ.నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ మెగా రిటైల్ లోన్ ఎక్స్‌పో లో సుమారు 4కోట్ల రూపాయల మేరకు విద్య,గృహ నిర్మాణ,కార్లు,మార్టిగేజ్ రుణాలను తక్షణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ మెగా రిటైల్ లోన్ ఎక్స్‌పో శనివారం,ఆదివారం రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఎక్స్‌పో నందు ప్రజల సౌకర్యార్థం మారుతీ,హోండా,ఎం.జి,డబ్ల్యూ,తదితర కార్ల కంపెనీ డీలర్లందరినీ ఒకచోటకు తీసుకురావడం జరిగిందని రీజనల్ మేనేజర్ తెలిపారు.కార్లు కొనుగోలు,విద్య,గృహ నిర్మాణాలకు రుణాలు అవసరమైన వారు కెనరా బ్యాంక్ శాఖలను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ రామ్‌కుమార్,కెనరా బ్యాంక్ రీజనల్ కార్యాలయం సిబ్బంది,జిల్లాలోని కెనరా బ్యాంక్ శాఖల మేనేజర్లు,కస్టమర్లు పాల్గొన్నారు.



## న్యాయస్థానం మెట్లు ఎక్కేందుకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి సిద్ధం కావాలి



**కావలి, జూన్ 10 ప్రభాతవార్త** న్యాయస్థానం మెట్లు ఎక్కేందుకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమా ర్‌రెడ్డి సిద్ధంగా వుండాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి హెచ్చరికలు చేశా రు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్‌పై వైసిపి రెండో స్థాయి నాయకులు నోటికొచ్చినట్లు నిందలు, ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. మా పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ నిజంగా అవినీతికి పాల్పడి వుంటే ఆధారాలతో సహా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సవాల్ విసిరారు. అవసరమైతే కోర్టులో కేసు వేయాలే తప్ప అనవసర వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జగనన్న లేఅవుట్ భూమికి సంబంధించి ఒక పేద రైతు వద్ద తన బినామీ పేరుతో ఎకరా 2 లక్షలకు కొనుగోలు చేసి అదే ఎకరాను నెల రోజుల్లో 50 లక్షలకు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేసిన దాఖలాల ఆధారాలు తమ పార్టీ అధ్యక్షుడు దగ్గర వున్నాయన్నారు. ఈ బాగోతంపై మా జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్ కోర్టుకు వెళ్తున్నారని ఎదుర్కోవడానికి ఎమ్మెల్యే సిద్ధంగా వుండాలని హెచ్చరించారు. రానున్న ఎన్నికలలో టిడిపి, వైసిపి అభ్యర్థులు సచ్చీలురైతే డబ్బులు పంచకుండా, కులమతాల పేర్లు ఎత్తకుండా ఉచితాల ఊసు లేకుండా ఓట్లు అడగాలన్నారు. అభివృద్దే నినాదంగా పోటీ చేస్తే తాను బిజెపి పార్టీ కావలి అభ్యర్థిగా పోటీ చేస్తానని ఎవరికి ఎన్ని ఓట్లు పడతాయో తెలుస్తుందన్నారు.

## కూలనున్న వైసీపీ కంచుకోట



**నెల్లూరు జూన్ 10, ప్రభాతవార్త-వైద్యం** ఈ జిల్లా వైసీపీ కంచుకోట అని ధాంబికాలు పలికి తొడలు కొట్టిన వైసీపీ నాయకులకు త్వరలోనే ఆ కోటకు తూట్లుపడి కూలిపోబోతోందని ఇప్పటికే అర్థం అయిఉంటుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్.సాబిర్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సాబిర్‌ఖాన్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది జిల్లాలోని వైసీపీ నాయకులు అధికారమధంతో విర్రవీగేవారన్నారు. అలాంటి వారి నోరు మూసుకునేందుకు నేడు ఆనం, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు టీడీపీలోకి రావడమే దానికి నిదర్శనమన్నారు. వైసీపీ తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలేనని మండిపడ్డారు. అధికార పార్టీలో ఉంటే ప్రజలకు న్యాయం చేయలేమనే ఉద్దేశ్యంతోనే ఎంతోమంది ఎమ్మెల్యేలు టీడీపీ బాటపడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకపక్క టీడీపీ యువనాయకుడు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర, మరోవైపు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా.చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అత్యధిక మెజార్టీతో గెలిచి తీరుందని వక్కాణించారు. 13న ఈ జి ల్లాలో ప్రారంభం కానున్న నారా.లోకేష్ పాదయాత్రకి ఘనంగా స్వాగతం పలుకుతూ జిల్లావ్యాప్తంగా పాదయాత్రని విజయవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## నాయీబ్రాహ్మణ కళ్యాణమండపం పునఃప్రారంభం



నెల్లూరుటౌన్, జూన్10, ప్రభాతవార్తఃనెల్లూరు నగరపరిధిలోని నవాబుపేట నరుకూరురోడ్డు వద్దవున్న శ్రీ మద్దులూరు వీరరాఘవయ్య నాయీబ్రాహ్మణ కళ్యాణమండపం అధునీకరించి పునఃప్రారంభం జరిగినట్లు నాయీబ్రాహ్మణ సంక్షేమసంఘం ప్రధానకార్యదర్శి వినుకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈకళ్యాణ మండపాన్ని నాయీబ్రాహ్మణు లందరు సద్వినియోగం చేసుకోవలసిందిగ ఆయన కోరారు. ఈకార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంక్షేమసంఘం నాయకులు పి. విరమణయ్య, మల్కాపురం కనకారావు, అన్నవరపు బ్రహ్మయ్య, వుండవల్లి శ్రీనివాసరావు, రాయువరపురామకృష్ణ, వేలూరు రంగారావు, వినుకొండవెంకటేశ్వర్లు, ఆర్ ప్రభాకర్‌రావు, మోమిడి వెంకటేశ్వరరావు, బురగాల బాలకోటయ్య, ఆర్ హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడింది బిజెపియే



**బిట్రగుంట, జూన్ 10 ప్రభాతవార్త** కేంద్రంలోని 9 సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అంత్యోదయ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిందని బిజెపి జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి పేర్కొన్నారు. బోగోలు మండలంలో బోగోలు బృందావనం కాలనీలో, నాగులవరంలో శనివారం రాత్రి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ 9 సంవత్సరాలలో 50 వేల హైవే రోడ్లు, విద్య, వైద్యం, ప్రధానమంత్రి ముద్రా యోజన, ఆవాస యోజన, డ్వాక్రా మహిళలకు రుణాలు వంటివి ఇచ్చారని ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో ఏ ప్రభుత్వం పాటుపడని విధంగా కళ్లకు కట్టినట్లు అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు స్పందించి సివాయిభూమి కబ్జానుంచి రక్షించండి



నెల్లూరుటౌన్, జూన్10, ప్రభాతవార్తఃనెల్లూరు నగరంలోని తక్కేమిట్ట ప్లైఓవర్‌వద్ద వున్న శివాయి భూమని కొందరు కబ్జాచేస్తున్నారని వారినుంచి భూమకి రక్షణ కల్పించాలని దాసరి రాజేష్, కమతం అశోక్‌లు విజ్ఞప్తి చేశారు. శనివారం విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు ఈశివాయిభూమిని గ్రామస్తులకు ఉపయోగపడే విదంగఅదికారులు చూడాలని కోరారు. ఈనెల 8వతేదీన తాము ఇక్కడ ఒక ఇంటిని ఖాళీ చేయించామని ఆరోపణలు కొందరుచేశారని ఇందులో ఏమాత్రం నిజంలేదని వారుస్పష్టచేశారు. ఈస్తలంలో గత20 సంవత్స రాలుగ తమ పూర్వికులు ఖర్మక్రియలప్పుడు రేవుగ ఉపయోగిం చుకుంటు న్నామన్నారు. అంతేతప్ప తమపై గిట్టనివారు చేసిన ఆరోపణలు నిరాధారమన్నారు. శ్రీనివాసులరెడ్డి అనేవ్యక్తి తమదని ముందుకొస్తున్నారని రెవిన్యూశాఖా దికారులు తక్షణమే స్పందించి రికార్డులను పరిశీలించి తగ చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని ప్రభుత్వ భూమని తేలితే ఈభూమని గ్రామస్తులందరికి ఉపయోగపడేవిదంగ చూడాలని వారు కోరారు. ఈసమావేశంలో వై. ఈశ్వరయ్య, టి.వి రాజ, బి. కిషోర్, కె. ఏడుకొండలు, జి మౌనిక, టి రేవతమ్మ, శెట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనాధకు అంత్యక్రియలు చేసిన అభయం సంస్థ



**కావలి, జూన్ 10 ప్రభాతవార్త** కావలి పట్టణ కోర్టు వీధి ప్రాంతంలో నివసిస్తున్న శివరామకృష్ణ శనివారం మృతి చెందారు. ఆయనకు ఎవరు లేకపోవడంతో మృతి చెందిన విషయం కావలి అభయం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు యిలింద్ర వెంకటేశ్వర్లు(ఇవిఎస్)కు తెలిపారు. వెంటనే ఆయన అభయం సభ్యులు, సేవకులతో ఆ ప్రాంతానికి అంతిమ యాత్ర రథంతో వెళ్లారు. స్మశాన వాటికకు తీసుకెళ్లి స్వీయ నిధులు వెచ్చించి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. అభయం సంస్థ సేవల్ని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా అభయం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు యిలింద్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికి 156 మంది అనాధలకు ఘనంగా దహన సంస్కారాలు నిర్వహించామన్నారు. భగవంతుడు తమ సంస్థకు సేవ చేసే అవకాశం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అభయం నిర్వాహకులు నూనె మోహన్, సేవకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బి.సి సమస్యలను పరిష్కరించాలి




**నెల్లూరుటౌన్, జూన్10, ప్రభాతవార్తః**కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకొని దీర్ఘకాలికంగ అపరిష్కృతంగవున్న బి.సిల సమస్యలను పరిష్కరించాలని సీమాంధ్ర బి.సి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య డిమాండ్‌చేశారు. నెల్లూరు నగరంలోని బి.సి స్టూడెంట్ పెడరేషన్ కార్యాలయంలో శనివారం విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. చట్టసభలలో బి.సిలకు రిజర్వేషన్ కల్పిస్తేనే దక్షిణాది రాష్ట్రాలలో బి.జె.పికి మనుగడ వుంటుందని ఆయన స్పష్టంచేశారు. భారతదేశవ్యాప్తంగ బి.సి ఇండస్ట్రీరియల్ పాలసి అమలుచేసి అర్హులైన బి.సి విద్యార్థులకు 50లక్షల రూపాయలు వడ్డీలేని రుణం మంజూరు చేయాలని 2024లో జరిగేఅసంబ్లీ ఎన్నికల్లో అన్ని జాతీయపార్టీలు ప్రాంతీయ పార్టీలు బి.సిలకు అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీసం 100సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్వామివారికి ఇంటూరి విరాళం రూ.1లక్ష

**వలేటివారిపాలెం జూన్ 10, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనసింహస్వామివారిని శనివారం కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తన సతీమణి బడవారిపాలెం మాజీ సర్పంచ్ ఇంటూరి సౌజన్యతో కలిసి స ందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన అన్నదాన విరాళం నిమిత్తంగ రూ.1లక్ష చెక్కును సతీసమేతంగా ఆలయ సహాయకమీషనర్ కె.బి. శ్రీనివాసరావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా వలేటివారిపాలెం, గుడ్లూరు, కందుకూరు మండలాల అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం, జనిగర్ల నాగరాజు, నార్నె రోశయ్య, కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## రాజకీయ గురువు పాపకన్ను రాజశేఖర్ రెడ్డితో మేరిగ బేటి



వేపినాపి(రాపూరు), జూన్10ప్రభాతవార్త జిల్లా స్ధానిక సంస్ధల ఎంఎల్‌సీ మేరిగ మురళీధర్ తన రాజకీయ గురువైన రాపూరు మాజీ సమితీ ఆధ్యక్షుడుపాపకన్ను రాజశేఖర్ రెడ్డితో శనివారం బేటి అయ్యి ఆయన ఆశీర్వదం తీసుకున్నారు. వేపినాపిలో ఒక దైవ కార్యక్రమంనిమిత్తం హైదరాబాదు నుండి వచ్చిన పాపకన్ను రాజశేఖర్ రెడ్డిని మేరిగ మురళీధర్ కలుసుకోని ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. తన శిష్యుడు మేరిగ మురళీధర్‌కు ఎంఎల్‌సీ పదవి దక్కడం పట్ల రాజశేఖర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోనిపలువురు సీనియర్ రాజకీయ నాయకులు చాలాకాలం తరువాత సోంత గ్రామానికి వచ్చిన పాపకన్ను రాజశేఖర్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలుసుకోన్నారు.

## వేపినాపి రామమందిరంలో నూతన విగ్రహ ప్రతిష్టకు అంకురార్పణ

**వేపినాపి(రాపూరు), జూన్10ప్రభాతవార్త** మండలంలోని వేపినాపి గ్రామంలో పాపకన్ను సోదరులచే నూతనంగా నిర్మించిన రామాలయం లో విగ్రహ ప్రతిష్టాపనకు సంబందించి శనివారం రాత్రి అంకురార్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ముందుగా పుట్టమన్ను తీసుకువచ్చిసాంప్రదాయ బద్ధంగా అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆలంకరించారు. ఈ కార్యక్రమంలో పాపకన్ను సోదరులైన సినియర్ రాజకీయ వేత్త రాపూరు మాజీ సమితీ ఆధ్యక్షుడుపాపకన్ను రాజశేఖర్ రెడ్డి, మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధు సూధన్ రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, రాపూరు సోసైటీ ఆధ్యక్షుడు పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## నృసింహుని నిత్య అన్నదానానికి రూ.1,09,000ల విరాళం



**పెంచలకోన(రాపూరు), జూన్10ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి రూ.1,09,000ల విరాళాన్ని శనివారం స్వామివారి భక్తులు ఆలయ అధికారులకు ఆందజేశారు. వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన అనిక నరసయ్య, విజయలక్ష్మీల జ్ఞాపకార్ధం ఈ విరాళాన్ని వారి కుటుంబ సభ్యులు దేవస్ధానం అధజకారులకు ఆందజేశారు. స్వామి వారి అన్నదానానికి విరాళం అందజేసిన భక్తులకు స్వామి వారి చిత్రపఠాన్ని, తీర్ధ ప్రసాదాలను దేవస్ధానం సిబ్బంది ఆందజేశారు.

## కోవూరు ఎమ్మెల్యేను కలిసిన ఈవోపీఆర్డీ



కోవూరు, జూన్ 10 ప్రభాతవార్త : కోవూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీగా బాధ్యతలు స్వీకరించిన ఆదినారాయణ శనివారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ చలపతిరావులు ఉన్నారు.

## పొనకా కనకమ్మ జీవితం అందరికి స్ఫూర్తిదాయకం



**కావలి, జూన్ 10 ప్రభాతవార్త** సమాజ సేవలో నిరంతరం పునీతమవుతున్న మహిళలకు పొనకా కనకమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని కావలి రెడ్‌క్రాస్ మహిళా విభాగం కన్వీనర్, ప్రముఖ మహిళా రక్తదాత పార్వతీశంకర్ తెలిపారు. టీం సేవియర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ రక్తదాతల దినోత్సవాలలో భాగంగా ఈ జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు పొనకా కనకమ్మ 132వ జయంతిని పురస్కరించుకుని శనివారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో మహిళలచే రక్తదానం, సీనియర్ మహిళా రక్తదాతలకు సన్మాన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పార్వతీశంకర్ మాట్లాడారు. పొనకా కనకమ్మ తన జీవితాన్ని, ఆస్తుల్ని సమాజ సేవకు, స్వాతంత్ర పోరాటానికి అంకితం చేశారన్నారు. పినాకిని గాంధీ సత్యాగ్రహ ఆశ్రమం, కస్తూర్బా విద్యాసంస్థలు స్థాపించారన్నారు. జమిన్ రైతు పత్రిక ఏర్పాటుకు సహకరించారని తెలిపారు. ఆమెకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా రక్తదాతలు పార్వతీశంకర్, స్వర్ణలత, ఉమాశర్మ, షమా రహీంబేగం, పద్మావతి, శేషమ్మ, వల్లూరమ్మలను ఘనంగా సత్కరించారు. మేఘన, స్వర్ణలతలు ఆలపించిన సామాజిక గీతాలు అందరిని ఎంతగానో ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో టీం సేవియర్స్ సభ్యులు కీర్తి, పూజిత, ప్రేక్ష, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**బిట్రగుంట, జూన్ 10 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం దళితవాడలో శనివారం పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు. ఈ దాడుల్లో నలుగురి నిందితుల్ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2 వేల 100 రూపాయల నగదు, పేకాట కార్డులు స్వాధీనం చేసుకున్నామని ఆమె తెలిపారు.

## బిట్రగుంటలో ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ని నిలుపుదల చేయాలంటూ జియంకు లేఖ



**బిట్రగుంట, జూన్ 10 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ని నిలుపుదల చేయాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు లేఖ రాసినట్లు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు శనివారం విలేకర్లకు తెలిపారు. గతంలో ఈ ఎక్స్‌ప్రెస్ రైలుని బిట్రగుంటలో నిలుపుదల చేయాలని కోరుతూ విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర్ సువేంద్రమోహన్‌కు ఆయన లేఖ రాయగా దానిపై సానుకూలంగా స్పందన రావడంతో పాటు డిఆర్‌యం బిట్రగుంటలో ఈ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేస్తే ఎంతో ప్రయోజనకరంగా వుంటుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు ఎంపి బీద మస్తాన్‌రావు మరో లేఖ రాయడం జరిగిందన్నారు. ఈ విషయమై నెల్లూరులో ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, మైనార్టీ నేత షమీవుల్లా బీద మస్తాన్‌రావును కలవగా తాను రాసిన లేఖ ప్రతిని వారికి అందించారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి కోసం ఏదైనా పరిశ్రమ పెట్టాలని ఇటీవల రైల్వే మంత్రిని నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి స్వయంగా కలిసి వినతి ఇవ్వడం, మరోవైపు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు రైల్వే సమస్యలపై స్పందించడం పట్ల బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్.కె.నూరుద్దీన్, బత్తుల రవిచంద్ర, దాసరి సునీల్ తదితరులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, జూన్ 10 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని బుడమగుంట కోళ్ల ఫారం దగ్గర రోడ్డు మీద పూరిపాక వేసుకొని జీవనం సాగిస్తున్న నిరుపేద గిరిజనుడు రాపూరి నరసింహులు (32) అనారోగ్యంతో మృతి చెందాడు. సంయుక్త సేవా సంస్థ సహకారంతో శనివారం నరసింహులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ రాపూరు నరసింహులకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరు ముందుకు రాకపోవడం, మృతదేహం ఉబ్బిపోయి దుర్వాసన వస్తుండటంతో చుట్టుపక్కల వారు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రకు, సభ్యులకు తెలియజేసిన వెంటనే స్పందించి అంత్యక్రియలు నిర్వహించడం సంతోషంగా వుందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సభ్యులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ క్లాసులు 12వ తేది నుండి ప్రారంభం

**కావలి రూరల్, జూన్ 10 ప్రభాతవార్త** పాలీసెట్ రిజిస్టర్ చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు, స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 12వ తేది నుండి క్లాసులు ప్రారంభంకానున్నాయని రుద్రకోట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుషిల్‌కుమార్‌ప్రియ తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్ నందు ఫండమెంటల్స్, మాథెమాటిక్స్ నందు కాన్సెప్ట్స్, ఫిజిక్స్ నందు బేసిక్స్, టేబుల్ టెన్నిస్ కోచింగ్, క్విజ్, ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, మరెన్నో ఇన్నోవేటివ్ కాన్సెప్ట్స్, రాష్ట్రంలోనే కావలి పాలిటెక్నిక్ నందు గొప్పగా నెలకొల్పిన లాబ్స్ పరిశీలన కలదు ఏ బ్రాంచి చేరేవారైనా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9949022772,73822197762 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



**కావలి రూరల్, జూన్ 10 ప్రభాతవార్త** గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని కావలి వెంగళరావునగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ రమ్య తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వెంగళరావునగర్‌లోని కొత్త శివాలయం వద్ద వున్న అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రమ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, గర్భవతులు రక్తహీనత లేకుండా చూసుకోవాలని తెలిపారు. లింగ వివక్షత వుండరాదని అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ వారు ఐరన్‌పాలిక్, కాల్షియం, విటమిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందిస్తాం

**కోవూరు, జూన్ 10 ప్రభాతవార్త** : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా డాక్టర్ ఐ. కృష్ణమౌర్య బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ మాధవీలత నెల్లూరుకు బదిలీ కావడంతో చింతలదేవి ఎన్‌కేబీసీలో సహాయ సం చాలకులుగా పనిచేస్తున్న ఆయన కోవూరు పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు, విడవలూరు మండలాల పరి ధిలో ఉన్న పాడి రైతులకు, పశు పోషకులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా అందించే అన్ని సంక్షేమ పథకాలు వారికి అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కృష్ణమౌర్యను పశు వైద్యులు డాక్టర్ ప్రీతి , వెలర్నరీ ఏవో సజ్జాద్, డాక్టర్ షబానా, డాక్టర్ ప్రసన్నాంజనేయులు, తదితరులు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు.




**పత్రికా ప్రకటన**

మా తాలూకు జాయింట్ సబ్ రిజిస్ట్రారు-1 నెల్లూరు వారి ఆఫీసులో తే 31.08.1984 దిన డాక్యుమెంటు నెం.5719/1984 రు విక్రయ పత్రము పెద్దలు దాఖలా కావలి స.రి.లో చేరిన కావలి బిట్-2 గ్రామ జలదంకి రోడ్డు డోరు నెం.10-8-14ఎ అసెస్‌మెంటు నెం.1030005451 గా గల 32 అంకణములు స్థలము అందులోని రెండు అంతస్థుల మిద్దె ఇల్లు గల ఆస్తికి సంబంధించిన ఈ క్రింద తెలిపిన రెండు లింకు డాక్యుమెంట్లు, 04-06-2023 తేదీన కావలి టౌన్, కోర్టు వీధి ప్రాంతములో పోయినవి. దొరికిన వారు ఈ క్రింద వారికి తెలియచేయగలరు.

1) 10-03-1975 తేదీ డాక్యుమెంటు నెం.247/1975, S.R.O. Kavali.

2) 16-01-1980 తేదీ డాక్యుమెంటు నెం.86/1980, S.R.O. Kavali.

DARAKAPU VENKATA SUBBA RAO

Cell : 7989677390


## కోవూరు సబ్ స్టేషన్‌లో వీసీబీ ఏర్పాటు



**కోవూరు, జూన్ 10 ప్రభాతవార్త** : కోవూరు లోని విద్యుత్ శాఖ సబ్‌స్టేషన్‌లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన వీసీబీకి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో డీఈ సతీష్ మాట్లాడుతూ ఈ వీసీబీ ఏర్పాటు వలన లో వోల్టేజీ సమస్య ఉత్పన్నం కాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ , ట్రాన్స్‌కో సిబ్బంది ఉన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**అసెట్ రికవరీ బ్రాంచి**

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,

ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**చర/స్థిరాస్థి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) / 6(2) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్థి/ చరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం కార్పొరేషన్ బ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (కార్పొరేషన్ ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్థులు **ఋణగ్రహీత శ్రీమతి పావని పోలిన**, డి.నెం.58-21-7/1, APSEB కాలనీ, సీతారామరాజునగర్, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం-530026. మరియు కో-అప్లికెంట్ / **హామీదారు : శ్రీ పోలిన వెంకట రవికిరణ్**, డి.నెం.58-21-7/1, APSEB కాలనీ, సీతారామరాజునగర్, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం-530026 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు **తేది.31-03-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 27,64,894.50 పై॥** (అక్షరములా ఇరవై ఏడు లక్షల అరవై నాలుగు వేల ఎనిమిది వందల తొంభై నాలుగు రూపాయల యాభై పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిలో **తేది.27.06.2023**న ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

సెక్యూర్డ్ అస్థుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

| స్థిర / చరాస్థి వివరములు | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్‌రిజిస్ట్రేషన్, ఎస్ నెం.1227 పార్టు, ప్లాట్ నెం.10,11,12,21,22 & 23, వార్డు నెం. 16-4, డి.నెం. 1863, హరనాథపురం వద్ద ఆర్‌సిసి స్లాబ్ రూఫ్డ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ "వైభవ్ ఫార్చ్యున్" రెండవ అంతస్తులో 1285 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. 206 శ్రీమతి పోలిన పావని గారికి చెందినది. (క్రయదస్తావేజు నెం. 2253/2016, తేది. 02-04-2016) | రిజర్వుధర : రూ॥ 28,10,000/- (అక్షరములా ఇరవై ఎనిమిది లక్షల పదివేలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 2,81,000/- (అక్షరములా రెండు లక్షల ఎనభై ఒక్క వెయ్యి మాత్రమే) బిడ్ పెంపుదల : 50,000/- (అక్షరములా యాభై వేలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.

1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com

2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.

3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 06-06-2023 — అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్

ప్రదేశం : విశాఖపట్నం — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి


## నిజమైన హీరో బాలకృష్ణ



**నెల్లూరు జూన్ 10, ప్రభాతవార్త-వైద్యం** ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవ తారకం క్యా న్సర్ ఆసుపత్రి నందమూరి.బాలకృష్ణ రీల్ హీరో కాదని రియల్ హీరోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం నగరంలోని గుప్తాపార్కు కూడలి 47వ డివిజ ను మాజీ కార్పొరేటర్ ధర్మవరం.సుజాతరావు ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు, బాలయ్య అభిమానులు సమక్షంలో ఆ డివిజను ఇన్‌చార్జ్ ధర్మవరం.గణేష్‌కుమార్ కేకు కట్ చేసి, మిఠాయిలు, శీతలపానీయాలు పంపిణీ చేశారు. నందమూరి వంశం గురించి చెప్పాలంటే మాటల్లో చెప్పలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎనికిపాటి.చెంగయ్య, కేసీ. భాస్కర్, మహంకాళి.వెంకట రమణయ్య, బి.చంద్ర, సిద్ధకళాచారి, కే.రాజ, పి.రాజ, సీ.వెంకటేశ్వర్లు, పి.ఉమేష్, హరి, ఎస్.శీన, చిన్నసాయి, వజ్రావతమ్మ, సరోజనమ్మ, ఈశ్వరీబాయి, సుధాకర్, వి.చంద్ర, మునిశేఖర్, శివ, సురేంద్రసింగ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సికి కుర్చీలు బహుకరణ




**బుచ్చి జూన్ 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని సిహెచ్‌సికి దొడ్ల కోదండరామిరెడ్డి మాజీ ఎంపిపి దొడ్ల విజయలక్ష్మి కుర్చీలు బహుకరించారు. ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతు బాలకృష్ణా జన్మదినం పురస్కరించుకొని సిహెచ్‌సికి కుర్చీలు బహుకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతు దొడ్ల కోదండరామిరెడ్డి సిహెచ్‌సికి అవసరమైన అనేక వస్తువులు బహుకరించారని ఆమె తెలిపారు. సిహెచ్‌సికి తమ వంతు సహాయంగాఏదో ఒకటి చేస్తు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నందుకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్య క్రమంలో సిహెచ్‌సి డాక్టర్లు,సిబ్బంది ఉన్నారు.

## టిడ్కో గృహాలలో గృహ ప్రవేశాలు చేసిన 33వ వార్డు లబ్ధిదారులు



**కావలి, జూన్ 10 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు టిడ్కో గృహాలలో స్థానిక 33వ వార్డుకు చెందిన లబ్ధిదారులు శనివారం గృహ ప్రవేశాలు చేశారు. 33వ వార్డు మాజీ కౌన్సిలర్, ఇన్ చార్జ్, వైసిపి నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఈ గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అమరా మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకా రంతో తన వార్డు లబ్దిదారులు టిడ్కో గృ హాలలో చేరి పూజా కార్యక్రమాలు చేసు కోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ నూతన గృహాలలో అన్ని శుభాలే జరుగుతాయని తెలిపారు. 33వ వార్డుకు చెందిన గుండాపంతుల కళ్యాణి,భైరవరపు సునీత, పావులూరి ప్రమీలలు ఇళ్లల్లో చేరారన్నారు.

## యన్నం వారి వివాహ వేడుకలకు ప్రముఖుల హాజరు



**వింజమూరు,జూన్10ప్రభాతవార్త:** వింజమూరు టిడిపి సీనియర్ నాయకులు యన్నం రామచంద్రారెడ్డి కుమార్తె డాక్టర్ ఇందిర వివాహానికి పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలకు ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ వంకి పెంచలయ్య దంపతులు , జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్ , మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ మద్దినేని అశోక్, మన ఫౌండేషన్ చైర్మెన్ మన్నేటి వెంకటరెడ్డి , వివిధ పార్టీలనేతలు , డాక్టర్ మాశిలామణి, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## "సండే" ఎండలు మండే

**కోవూరు, జూన్ 10 ప్రభాతవాం** రోజురోజుకు ఎండలు తీవ్రతరం కావడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గత వారం రోజులుగా ఎండలు తగ్గుముఖం పట్టే దాఖలాలు లేక రోజురోజుకు పెరిగిపోవడంతో ముఖ్యంగా వృద్దుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఉదయం 10 గంటలు అయితే రోడ్లన్ని నిర్మానుషంగా కానవస్తున్నాయి. ఆదివారం భానుడి ప్రతాపం తీవ్రరూపం దాల్చడంతో ప్రజలు అల్లాడిపోయారు. సూర్య తాపానికి, ఉక్కపోతకు తట్టుకోలేక పట్టణ ప్రజలు విలవిలాడారు. ఆదివారం ఉష్ణోగ్రత ఓ వైపు ఉక్కిరిబిక్కిరితో ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో నిర్మానుషంగా మారాయి. ప్రజలు దాహార్తి తీర్చుకొనేందుకు కూల్‌డ్రింక్స్ షాపుల వైపు పరుగులుతీశారు. పట్టణంలో ఇటీవల తూతూ మంత్రంగా ఏర్పాటుచేసిన చలివేంద్రాలు ప్రజలకు ఆశించిన మేర దాహార్తిని తీర్చలేకున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వేపినాపి పిహెచ్‌సిలో గర్భవతులకు వైద్యపరిక్షలు



**వేపినాపి(రాపూరు),జూన్10ప్రభాతవార్త** మండలంలోని గర్భవతులకు వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివాంర వైద్యపరిక్షలను నిర్వహించారు. పియంఎస్‌ఎంఎస్ ప్రోగ్రాం కింద నిర్వహించిన ఈ వైద్య శిభిరంలో మండలంలోని 50 మంది గర్భశతులకు వైద్యధికారిణి డాక్టర్‌జి. సుదర్శనమ్మ వైద్యపరిక్షలను నిర్వహించారు. వారిక రక్త పరిక్షలు నిర్వహించి రక్తహీనత వున్న వారికి ఐరన్ పోలిక్ యాసిడ్‌మాత్రలు, బి కాంప్లేక్స్ మాత్రలు,కాల్షియం ట్యాబ్‌లెట్‌లు అందించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఒక్కరుక్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలను నిర్వహించుకోవడంతో పాటు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వైపినాపి పిహెచ్‌సి పరిధిలోని ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖులతో మద్దినేని



**వింజమూరు,జూన్10ప్రభాతవార్త:** మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ మద్దినేని అశోక్‌బాబు శనివారం వింజమూరులో ని యన్నం రామచంద్రారెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన పలువురితో కలసి ఇష్టాగోష్టి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ జడ్పీచైర్మెన్ చెంచలబాబు యాదవ్ , డాక్టర్ మాశిలామణి , నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, గూడా నరసారెడ్డి , గురజాల వెంకటరమణయ్య, మలిరెడ్డి విజయ కుమార్‌రెడ్డిలతో సమావేశం నిర్వహించారు.

## మర్రిబోయిన కుటుంబానికి బొల్లినేని ఆర్థికసాయం



**వింజమూరు,జూన్10ప్రభాతవార్త:** వింజమూరు మండలం రావిపాడుకు చెందిన మర్రిబోయిన వెంకటేశ్వర్లు కుటుంబానికి ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ 10వేల రూపాయల ఆర్థికసాయాన్ని శనివారం అందించారు. ఇటీవల వెంకటేశ్వర్లు తండ్రి వెంకట్రామయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతిచెందాడు. వారి కుటుంబాన్ని బొల్లినేని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొంగటి రఘునాధరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్ , టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు కాకి ప్రసాద్, కొండపల్లి వెంకటేశ్వర్లు , ఇతర నాయకులు పాల్గొన్నారు.

# భరత్... నోరు అదుపు చేసుకోకపోతే తరిమికొడతాం



**కావలి, జూన్ 10 ప్రభాతవార్త** బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ నోరు అదుపు చేసుకోకపోతే కావలి నుంచి తరిమి తరిమి కొడతామని వైసిపి నేతలు తీవ్ర స్థాయిలో రెచ్చిపోతూ హెచ్చరికలు చేశారు. కావలి ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, మాజీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు కుందుర్తి శ్రీనివాసులు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, గంధం ప్రసన్నాంజనేయులు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, తదితరులు బిజెపి నేత భరత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ హెచ్చరికలు చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నోరు అదుపుచేసుకోకపోతే కావలి నుంచి తరిమి తరిమి కొట్టి నీ సంగతి తేలుస్తామని సవాళ్లు విసిరారు. బిజెపి పార్టీకి పరువు తీస్తున్న వ్యక్తి భరత్‌కుమార్ అన్నారు. భరత్‌కుమార్ చేష్టలు తట్టుకోలేక ఆయన తండ్రి బల్లయ్య బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. తల్లి రత్తమ్మ పోషణకు 9 వేలు ఇస్తానని పెద్ద మనుషులు దగ్గర ఒప్పుకున్న ఈ పెద్దమనిషి ఆ డబ్బుల కోసం ఆ తల్లి తల్లిడిల్లుతుందన్నారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్‌గా భరత్ పనిచేసి అవినీతికి పాల్పడ్డాడన్నారు. బిజెపి నుంచి ఒకే ఒక్క కౌన్సిలర్‌గా గెలిచిన భరత్‌కు బీద మస్తాన్‌రావు వైస్ చైర్మన్‌గా పట్టంకడితే ఆయనకే పంగనామాలు పెట్టిన వ్యక్తి అన్నారు. బిజెపి అధ్యక్షుడుగా కావలి నియోజకవర్గంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఒక్కరిని కూడా గెలిపించుకోలేకపోయాడన్నారు. ప్యాకేజిల కోసం ఉదయగిరి, ఆత్మకూరులలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైన వ్యక్తి జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్ యాదవ్ అని దుయ్యబట్టారు. ఎంతమందిని పెళ్లి చేసుకుంటావని, నీ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని భరత్‌ని హెచ్చరించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడుగా వెంటనే రాజీనామా చేయాలని ఆయనను డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ అంటే తమకెంతో గౌరవం వుందన్నారు. బిజెపి నేత కందుకూరి సత్యం పాతతరం నేతల వల్ల బిజెపికి ఇక్కడ గౌరవం వుందన్నారు. సభ్యత, సంస్కారం, నీతి నిజాయితీ లేని కావలి భరత్‌కుమార్‌ను బిజెపి జిల్లా అధ్యక్షుడుగా ఎంపిక చేయడం ఆ పార్టీకి కర్మ పట్టిందన్నారు. పత్రికలలో రాయలేని పదాలతో భరత్‌కుమార్‌పై వైసిపి నేతలు తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఉన్నత విద్యావంతుడు అని రెండు సార్లు కావలి ఎమ్మెల్యేగా విజయం సాధించి మూడో సారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రతాప్‌రెడ్డి కాబోతున్నాడని తెలిపారు. కష్టపడి పైకొచ్చి బెంగుళూరులో ఆర్థికంగా స్థిరపడి కుటుంబ సభ్యులందరిని ఆర్థికంగా ఆదుకున్న మంచి వ్యక్తి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని తెలిపారు. అలాంటి వ్యక్తిని విమర్శించడం నీ స్థాయికి తగదని భరత్‌ని హెచ్చరించారు. భరత్ ఎంత మోసగాడో కావలి ప్రాంత ప్రజలకు తెలుసునన్నారు. కావలిలో పొద్దస్తమానం ప్రెస్‌మీట్లు పెట్టి మా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఇక విమర్శిస్తే తీవ్ర పరిణామాలు భరత్‌కుమార్ ఎదుర్కోవాల్సి వస్తుందని, తగిన రీతిలో బుద్ధిచెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు జనిగర్ల మహేంద్ర యాదవ్, కుందుర్తి కామయ్య, ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి(చందు), మండలి కృష్ణారావు, షేక్ చెన్నయ్య, కలికి శ్రీనివాసులరెడ్డి, డేగా రామయ్య యాదవ్, కోటయ్య, ప్రభాకర్‌చౌదరి, తదితరులు పాల్గొని మాట్లాడారు.

# విధేయతకే మండలపరిషత్ అధ్యక్షురాలి పీఠం



**రాపూరు, జూన్10 ప్రభాతవార్త** రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, అధికార పార్టీనుండి ఎన్ని ఒత్తిడులు వచ్చినా తలొగ్గక విధేయతతోనమ్ముకున్న నేత పక్షానే నిలిచిన రాపూరు బిట్ 3 యంపీటీసి కుమ్మరుగుంట ప్రసన్నకే ఎట్టకేలకు రాపూరు మండల పరిషత్‌ఆధ్యక్షురాలి పదవిని దివంగత రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి కుటుంబసభ్యులు కట్టబెట్టారు.

వెంకటగిరి నియోజకవర్గఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని పార్టీ ఆదిష్టానం పక్కన పెట్టి సమన్వయకర్తగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని నియమించడంతోయంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి పక్షాన వున్న 12 మంది యంపీటీసులలో ముగ్గురు ఓసి, ఇద్దరు ఎస్‌సీ సభ్యులు అధికార పక్షం అయిన పాపకన్ను వర్గంలో చేరిపోయారు. ఇంతలో యంపీపీ బాలకృష్ణా రెడ్డి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతిచెందడంతో ఆయన స్థానంలో తాత్కాలిక ఆధ్యక్షురాలిగా మండల ఉపాధ్యాక్షురాలు రాపూరు బిట్ 3 యంపీటీసి కుమ్మరిగుంటప్రసన్న తాత్కాలిక ఆధ్యక్షురాలిగా భాద్యతలు చేపట్టారు. అప్పటి నుండి అధికార వర్గం నుండి ఆమెకు అనేక ఒత్తిళ్లు, వేదింపులు మొదలై నాయి.

అయినా అమె వాటిని లెక్క చేయకుండా తనకు యంపీటీసి పదవిని ఇప్పించిన చెన్ను వర్గంతోనే కొనసాగింది. ఇంతలో చెన్ను వర్గంలో వున్న మరో ఓసి యంపీటీసి సభ్యుడు పాపకన్ను వర్గంలోకి వెల్లారు. ఈ క్రమంలో యంపీపీ ఎన్నికకు రాష్ట ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో మండలంలో రెండు వర్గాలలో ఎన్నికల హడావుడి మొదలైంది. వున్న12 యంపీటీసిలలో పాపకన్ను వర్గంలో 6, చెన్ను వర్గంలో 6 యంపీటీసిలు వుండటంతో ఎవరికి వారు యంపీపీ పదవి మాదిఅంటే మాదే అంటూ క్యాంపులు ఏర్పాటు చేసి యంపీటీసిలను క్యాంపులకు తరలించారు.

అయితీ పార్టీ ఆధిష్టానం రాష్ట పార్టీరాజకీయ సల హాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ద్వారా మరణించిన చెన్ను బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులు సూచించన వ్యక్తికే యంపీపి పదవి ఇవ్వాలని వెంకటగిరి నియోజవకర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి చెప్పించారు. మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి భీఫారం అందజేశారు. చెన్ను వర్గంలోనే వుంటు ఎన్ని ఒత్తిడులు వచ్చిన భయపదకుండావుండిన ఎస్‌సీ సభ్యురాలు అయిన కుమ్మరిగుంట ప్రసన్నను యంపీపీ అభ్యర్ధిగా చెన్ను వర్గం ప్రకటించింది. ఓసి కి కేటాయించనస్థానంలో ఎస్‌సీ మహిళను ఎలా పెడతారంటూ తనకు యంపీపీ పదవి కేటాయించాలని చెన్ను వర్గంలోని ఓసి సభ్యురాలుఅడగటంతో పేరు ప్రకటించిన తరువాత అభ్యర్దిని మార్చేది లేదంటూ పెంచలకన దేవస్దానం చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిస్పష్టం చేశారు. దీంతో అలిగిన ఆ సభ్యురాలు కూడా పాపకన్ను శిభిరంలోకి చేరుకుంది. దీంతో వారి భలం 7కి చేరడంతోతమకు మెజారిటీ వుందని తాము సూచించన వారికే యంపీపీ పదవి ఇవ్వాలంటూ పాపకన్ను మధుసూధన్ రెడ్డి పట్టుబట్టితోలి రోజు ఎన్నికలకు హాజరు కాలేదు. దీంతో వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, జిల్లాస్థానిక సంస్థల యంఎల్‌సీ మేరిగ మురళీధర్‌లు పాపకన్ను అతిధి గృహానికి చేరుకోని పార్టీ ఆధిష్టానం చూసించిన వారికిమద్దతు తెలపాలని వారికి తెలిపి బలవంతంగా అందుకు పాపకన్ను వర్గంలోని యంపీటీసిలకు నచ్చచెప్పి యంపీపీ ఎన్నిక ఏకగ్రీం అయ్యేలా చేశారు.

చెన్ను నిర్ణయంపై మండలంలో దళితులు ఆనందం ఓసి జనరల్ స్థానాన్ని ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా తలొగ్గకుండా నమ్ముకున్న దళితులకు కట్టబెట్టి న్యాయం చేసిఇ పెంచలకోన దేవస్థానం చెర్మెన్ చెన్ను తిరిపాల్ రెడ్డికి మండలంలోని దళితులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గతంలో యంపీపీగా వున్న చెన్ను బాలకృష్ణా రెడ్డి సైతం నమ్ముకున్న దళితులకు ఆయన అనేక రాజకీయ పదవులను ఇప్పించిన సందర్భలాను గుర్తు చేస్తున్నారు. అయన దారిలోనే ఆయన సోదరుడు చెన్ను తిరిపాల్ రెడ్డి నిలవడం పట్ట వారు ఆయనకుప్రత్యేకంగా ధన్యవదాలు తెలిపారు. మండలంలోని దళితులందరూ ఇకపై చెన్ను కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.

# టీడీపీ కార్యాలయంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**నెల్లూరు జూన్ 10, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ప్రముఖ సినీన టుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్స్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి.బాలకృష్ణ 63వ పుట్టినరోజు వేడుకను నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ జిల్లా ప్రధాన నాయకుల తోపాటు మాజీమంత్రి ఎస్.అమర్నాథ్‌రెడ్డి, జిల్లా పార్టీ పరిశీలకులు బీసీ.జనార్ధన్‌రెడ్డిలు కూడా ఈ పుట్టి నరోజు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు ముందుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నందమూరి.బాలకృష్ణ 63వ జన్మదిన కేకును కోటంరెడ్డి. శ్రీనివాసులురెడ్డితో కలిసి మాజీమంత్రులు సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, ఆనం.రామనారాయణరెడ్డి, ఎస్.అమర్నాథ్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, పార్టీ పరిశీలకులు బీసీ.జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి.లక్ష్మయ్యనాయుడు, కంభం.విజయరామిరెడ్డి, నెలవల.సుబ్రమణ్యం, తదితరులతో కలిసి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నేతలు మాట్లాడుతూ నందమూరి బసవతారకం పేరుతో తన తల్లిజ్ఞాపకార్థం కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి బాలకృష్ణ తన తండ్రి చూపిన మార్గంలో పేద బడుగు వర్గాలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తూ ఎంతోమంది కేన్సర్ రోగుల ప్రాణాలను కాపాడుతున్నారన్నారని కొనియాడారు. సినీరంగంలోనే కాక రాజకీయ, సేవారంగాల్లో కూడా నందమూరి బాలకృష్ణది ప్రత్యేక స్థాన మని, ఆయన మరో 30ఏళ్ళు సినీ, రాజకీయ, సేవారంగాల్లో రాణించాలని, ఆ దేవుడు ఆయనకు, ఆయన కుటుంబసభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వరాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్ర మంలో కావలి టీడీపీ ఇన్‌చార్జ్ వ రా లే పా టి . సు బ్బా నా యు డు, ఆనం.రంగమయూర్‌రెడ్డి, ఆనం.శుభకర్‌రెడ్డి, పుట్టం.బ్రహ్మానందరెడ్డి, బొమ్మి.సురేంద్ర, పార్టీ నాయకులు చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, జన్ని.రమణయ్య, కప్పిర.శ్రీనివాసులు, మామిడాల.మధు, కువ్వారపు.బాలాజీ, కప్పిర.రేవతి, ఖాదర్‌బాషా, మొయినుద్దీన్, హయాత్‌బాబా, జలదంకి.సుధాకర్, శ్రీదేవి, జివిఎస్.శేఖర్‌రెడ్డి, నెల్లూరు,మురళినాయుడు, రమేష్ నాయుడు, సిరాజ్, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించడం ఆనంకు తగదు



**చేజర్ల, జూన్10ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించడం వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డికి తగదని చేజర్ల మండల వైసిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం చేజర్ల మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కరరెడ్డి, చేజర్ల జెడ్పిటిసి మెంబర్ పీర్లపార్థసారధి, వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి బాలిరెడ్డి సు ధాకర్‌రెడ్డిలు ఆనంపై విమర్శలు చేశారు. వైసిపిలో టిక్కెట్ పొంది శాసనసభ్యులుగా గెలుపొందిన ఆనం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

అవసరానికి పార్టీలు మారే ఆనం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని, ఆత్మకూరు శాసనసభ్యులు విక్రమ్‌రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. ఆయన రాపూరులో మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేశారో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా ఏమాత్రం అభివృద్ధి చేశారో చెప్పాలని, పజలందరికి అవసరమైన పెన్నానదిపై వంతెనను పూర్తికానివ్వకుండా అడ్డుకున్నారని, దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి చొరవతో పని పూర్తయిందని వారు పేర్కొన్నారు. ఆబిడ్జికి ఆయన పేరునే పెట్టిన విష యం విధితమేనని వారు పేర్కొన్నారు.

ఆత్మకూరుకు హాస్పిటల్, ఆర్డీవో కార్యాలయం, పెన్నానదిపై వంతెన తప్ప మరే ఇతర అభివృద్ధి కన్పించలేదని వారన్నారు. రాష్ట్రంలో కరోనా విలయతాండవం చేస్తే రాష్ట్రం అభి వృద్ధి చెందలేదని విమర్శించడం ఎంతవరకు సబబు అన్నారు. ఆత్మకూరు అభివృద్ధికోసం మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరమ్ పేరుతో స్వంత నిధులతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారని, అలాంటి మనసున్న వ్యక్తిని విమర్శించడం ఆనంకు భావ్యం కాదన్నారు. ఇకనైనా అభివృద్ధిని గుర్తించి విమర్శలు మానుకోవాలని వారు హితవు పలికారు. వైసిపి నాయకులు పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, తేళ్ళశేఖర్‌రెడ్డి, నోటి సుందరరామిరెడ్డి, మదమంచి వెంకటరత్నంచౌదరి, కాకుమూడివెంకటరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మీ ఇంటూరి కార్యక్రమం




**కందుకూరు, జూన్10, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో కందుకూరు మండలంలోని మహదేవపురంలో శనివారం ప్రారంభించారు. గ్రామంలోని శ్రీ అంక మ్మ తల్లి దేవస్థానంలో ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు మాజీ శాసనసభ్యులు దివి శివరాం, నియోజకవర్గ పరి శీలకురాలు కె.కుసుమకుమారి, ఇతర నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అవరణలో మొక్కలునాటి మీడియాతో మాట్లాడిన అనంతరం శ్రీనివాసకాలనీలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పం పిణీ చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన 6అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు చిట్టా హరికృష్ణ, పార్టీ నాయకులు ఒరుగంటి వెంకట్రావు, శేషారావు, సుధాకర్, దావా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్య క్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మదాల లక్ష్మీనరసింహం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలోనే వాటర్ ప్లాంట్ పూర్తిచేసేలా చర్యలు




**కోవూరు, జూన్ 10 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గత సం వత్సర కాలంగా విద్యార్థులు మంచి నీరు తాగే వాటర్ ట్యాంక్ పనులు పూర్తికాని నేపథ్యంలో ఈ నెల 7వ తేదిన వార్తలో ప్రచురితమైన కథనానికి సర్వశిక్ష అభియాన్ అధికారులు స్పందించారు. ఈ మేరకు శనివారం బా లికోన్నత పాఠవాలకు సర్వశిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రావ ణ్‌కుమార్ వచ్చి ప్లాంట్‌ను పరిశీలించి కాంట్రా క్టర్‌కు పలు సూచనలు చేశారు. యుద్ధప్రాతి పది కన ఈ ప్లాంట్ పనులు పూర్తిచేసి సాధ్యమైనంత త్వరలో విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డు ద్వారా జిల్లాలో 39 పాఠశాలల్లో 33 కోట్ల వ్యయంతో పనులు సాగుతున్నాయని, ఇప్ప టివరకు 33 పనులు పూర్తికాగా.. 6 పనులు మాత్రం వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నాడు-నేడు పథకం కింద సర్వశిక్ష అభియాన్ ద్వారా 232 కోట్ల వ్యయంతో 702 పాఠశాలల్లో పనులు సాగుతున్నాయని, సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ నుంచి మెటీరియల్‌రావాల్సి ఉందని, అవి రాగానే పనులుచ పూర్తవు తాయ న్నారు. అదేవిధంగా జిల్లాలో నాడు-నేడు పథకం కింద 22 జూనియర్ కళాశాలల్లో 13.44 కోట్ల వ్యయంతో పనులు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ఏఈ అహ్మద్ బాషా ఉన్నారు.

# మాలకొండ శనివారం ఆదాయం రూ.13లక్షలు

**వలేటివారిపాలెం జూన్ 10, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.13, 21,515ల మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.8,350లు కుంకుమార్చన పూజల ద్వారా రూ.2 4,800 లు, వివాహాల నిర్వహణ వలన రూ.20,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.90,800లు, వాహనపూజల వలన రూ.4,960లు, ప్రత్యేకదర్శనం రూ.4,82,400లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.640లు, రూముల అద్దెలు రూ.36,090లు, కవర్లు అమ్మకం వలన రూ.9,300 లు, అన్నదానం నిమిత్తం రూ.3,75,470లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,20,605లు విరాళాలు 48,100లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. భక్తుల దర్శన ఏర్పాట్లును ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.



# గిరిజన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించిన బొల్లినేని



**జలదంకి, జూన్10, ప్రభాతవార్తః** ఉదయగిరి మాజీశాసనసభ్యుడు బొల్లినేని వెంకటరామారావు శనివారం జల దంకి మండలం కొత్తపాళెంలో గిరిజన కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. గ్రామ గిరిజన కాలనీకి చెందిన తలపల తిరుపతయ్య(51) గత రెండు రోజులక్రితం కలిగిరి మండలంగుడ్లొదొన గ్రామ మామిడి తోటలో కరెంటుషాక్‌కు గురై మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న బొల్లినేని గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబ నేపద్యం అడిగితెలు సుకు న్నాడు. తిరపతయ్య భార్య అంజమ్మ, కుమారుడుకి ధైర్యచెప్పారు. అనంతరం కాలనీలోని మహిళలతో మాట్లాడారు. ఈసందర్భంగ తమకు స్మశానస్థలంలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు బొల్లినేని దృష్టికి తీసుకొచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కాలనీ బాగుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీయిచ్చారు. అనంతరం ప్రధాన గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో రెండు గడ్డివాములు దగ్గమైన నేపద్యంలో బాదిత రైతులు లోకిరెడ్డి మహేంద్రరెడ్డి, మాల్యాద్రిరెడ్డిలను వారి నివాసాలకెళ్ళి పరామర్శించాండు. వారికి కూడా పదివేల రూపాయలను అందజేశారు. అలాగే గ్రామ తెలుగు దేశం బి.సినేత మందాటి మాల్యాద్రి నివాసానికివెళ్ళి పరామర్శించాడు. మాల్యాంద్రి తండ్రి మాలకొండయ్య అనారోగ్యబారీనపడిన నేపద్యంలో ఆయన ఆరోగ్యంగూర్చి వాకబుచేశాడు. ఆయనవెంట మండలపార్టీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి, మాజీ అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి, కంచర్లవినోద్‌నాయుడు, పంచాయతీ నేతలు గునపాటి కెంకటేశ్వర్లరెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, బాబు ల్‌రెడ్డి, సోమవరప్పాడు నేత మదన్ మండల పార్టీ ఎస్.సిసెల్ అధ్యక్షుడు ఏగూరి రఘు తదితరులు వున్నారు.